రెవెన్యూ అధికారుల స్వార్థానికి కుటుంబం రోడ్డెక్కింది

- వంశీ మృతికి రెవెన్యూ అధికారులే బాధ్యులు
- ఆర్ ఐ విష్ణు ను సర్వీస్ నుండి తొలగించాలి
- సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం: మధ్య తరగతి కుటుంబానికి చెందిన వంశీ మృతికి రెవెన్యూ అధికారులు బాధ్యత వహించాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ విష్ణు ను విధులనుండి తొలగించాలని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపీర, కార్యవర్గ సభ్యుడు గాదిలింగ, మునాఫ్ తో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాశ్రీరాములు మాట్లాడుతూ వంశీ మృతికి కారణమైన రెవెన్యూ అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల న్నారు. అనంతలో కబ్జాకోరుల ఆగడాలకు నిండు ప్రాణం బలైపోయిందని విచారం. వంశీ సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు బుల్లెట్ బాబా ,సర్దార్, ఖాసీంలను అరెస్ట్ చేశారేగాని నకిలీ పత్రాలు సృష్టించిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ విష్ణు, మరో విఆర్ఓ పై ఎందుకు చర్యలు తీసుకోలేదని సూటిగా ప్రశ్నించారు. దొంగ రికార్డులు సృష్టించడంలో ఆర్ ఐ ,విఆర్వోల ప్రమేయం ఉందని తెలిసినా పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరి స్తున్నారని ధ్వజమెత్తారు. రెవెన్యూ కార్యాలయంలో సామాన్యుడికి కష్టాలు తప్పడం లేదని ఉన్న ఇంటిపట్టా నకలు కోసం అర్జీ పెట్టుకుంటే లబ్ది దారుడు పట్టా పొందేందుకు సంవత్సరాల కాలం పడుతోందన్నారు. ఇటీవల కాలంలో నగర శివార్లలో భూముల ధరలు కోట్ల రూపాయలు పెరిగాయని దీంతో భూకబ్జా దారులు అధికార పార్టీ నేతల అండతో భూములకు సంబంధించిన మధ్యతరగతి కుటుంబాలను టార్గెట్ చేస్తూ భూ దందా కొనసాగిస్తున్నారని తూర్పారబట్టారు. ఇంతకరుగుతున్నా పోలీసులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. ప్రజా ప్రతినిధుల అండదండలతో కబ్జా రాయుళ్ళు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములను సైతం రికార్డుల్లో తారుమారు చేసి కోట్ల రూపాయలు అక్రమంగా ఆర్జిస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. అర్బన్ నియోజక వర్గ పరిధిలో జరుగుతున్న భూ దందాలపై జిల్లా ఎస్పి స్పందించాలని డిమాండ్ చేశారు. అర్బన్ నియోజక వర్గ పరిధిలోని సమస్యాత్మకంగా ఉన్న 102 సర్వే నెంబర్ భూమిని సర్వే చేయకుండా రెవెన్యూ అధికారులు ఎలాంటి సమస్యలు లేని సర్వే నెంబర్లు 103,104,110 లో సర్వే చేస్తున్నారని ఆర్డివో వైఖరిని తప్పుబట్టారు. రెవెన్యూ అధికారుల స్వార్థానికి బలైన వంశీ కుటుంబానికి న్యాయం చేయాలని లేనిపక్షంలో పోలీసు కార్యాలయాల వద్ద ఆందోళనకు వెనుకాడమని హెచ్చరించారు.

నీటి సమస్య పరిష్కరించాలని ఎంపీడీవో ఆఫీస్ ముట్టడి

విశాలాంధ్ర-శెట్టూరు: గుక్కెడ నీళ్ల కోసం గుప్పెడు కష్టాలు నీటి సమస్య పరిష్కరించాలి మహాప్రభు అంటూ ఆందోళన చేపట్టిన మహిళలు. గత నెల రోజుల నుండి మండల కేంద్రంలో సినిమా హాలు ఏరియాలో నీటిఎదడి నెలకొంది. గత నెల రోజుల నుంచి గ్రామ సర్పంచ్ , పంచాయతీ అధికారులకు అనేకసార్లు నీటి సమస్యపై అధికారులకు ఫిర్యాది చేసినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని మహిళలు ఆవేదన చెందారు. విసుగు చెందిన మహిళలు గురువారం ఎంపీడీఓ ఆఫీస్ ముట్టడించి ఆందోళన చేపట్టారు. మా ఏరియాకి నీటి సమస్య పరిష్కరించేం తవరకు ఆందోళన చేపడతామని అధికారులకు తెలియజేశారు. ఆఫీస్ చుట్టూ తిరిగినా కూడా అధికారులు మాత్రం నీటి సమస్య పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మహిళాలు అధికారులపై మండిపడ్డారు. ఇంత నిర్లక్ష్యం ఉంటే సమస్యలు ఎవరు పురస్కరిస్తారంటూ తమ గోడను మీడియా దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు స్పందించి మాకు నీటి సమస్య పరిష్కారం చూపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమా, రాజన్న, నాగరాజు, వన్నూరు స్వామి, వేదవతి,లక్కవ్వ, లతమ్మ ,మహాలక్ష్మి, లలితమ్మ కళావతి, పాల్గొన్నారు.

ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-బెలుగుప్ప: ఎన్. గుండ్లపల్లి రహదారి మధ్యలోని బ్లాక్

స్పాట్లను విజిట్ చేసిన ఎస్పీ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం కళ్యాణదుర్గం-ఎన్ గుండ్లపల్లి రహదారి మధ్యలోని బ్లాక్ స్పాట్ ప్రాంతాలను ఆయన విజిట్ చేశారు. ఆ రహదారిలోని బ్రహ్మణపల్లి బ్లాక్ స్పాట్ ను సందర్శించి అక్కడ తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగే వీలున్న ప్రాంతాలలో ఎక్కడెక్కడ స్పీడు బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలో స్థానిక పోలీసు అధికారులకు వివరించారు. రోడ్డుకిరువైపులా కంప చెట్లు,పొదలు ఉండకుండా రహదారి స్పష్టంగా కన్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు మునుపు బెళుగుప్ప పోలీసుస్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రిసెప్షన్ రిజిష్టర్ ను,సి.డి ఫైళ్లను చూశారు. జిల్లా ఎస్పీతో పాటు ఉరవకొండ రూరల్ సి.ఐ బి.శేఖర్, బెళుగుప్ప ఎస్సై రామకృష్ణయ్య పాల్గొన్నారు.

అర్హత ప్రమాణాలను గాలికి వదిలేసిన అధికారులపై చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : ఉపాధ్యాయ అర్హత ప్రమాణాలను గాలికి వదిలేసి.. నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు భర్తీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుళ్లాయి స్వామి, కార్యదర్శి జి చిరంజీవిలు పేర్కొన్నారు. గురువారం అనంతపురం పట్టణంలోని ఎస్ ఎస్ ఏ కార్యాలయం కార్యాలయం వద్ద కేజీ విపి లో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న 256 మంది ఉపాధ్యాయులను తొలగించి ఉద్యోగులను రోడ్డును పడేసేలా నిర్ణయాలు తీసుకోవడం పట్ల ఏఐఎస్ఎఫ్ నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. రాజకీయ నేతల సిఫారసులతో ఉపాధ్యాయ వృత్తి అనుభవం ఉన్నట్టుగా చూపుతూ.. ఉద్యోగాలు పొందిన వారిని వెంటనే తొలగించి అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరారు.

దేవాలయ నిర్మాణానికి లక్ష విరాళం

విశాలాంధ్ర-రాప్తాదు: మండలంలోని మరూరు గ్రామం ఎస్సీ కాలనీలో పెద్దమ్మ దేవత దేవాలయాన్ని నూతనంగా నిర్మించడానికి రాప్తాడు జెడ్పీటీసీ పసుపుల హేమావతిఆదినారాయణ, మాజీ వైస్ ఎంపీపీ పసుపుల కదిరప్ప కుటుంబ సభ్యులు తమవంతు సాయంగా గురువారం రూ. ఒక లక్ష విరాళం అందజేశారు. దేవాలయ నిర్మాణానికి భవిష్యత్తులో తమవంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల కన్వీనర్ బి.నారాయణస్వామి, ప్రకాష్, మరూరు ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

మండల విద్యాధికారి గా హరికృష్ణ బాధ్యతలు

విశాలాంధ్ర-బెలుగుప్ప: మండల విద్యాశాఖ అధికారి 2గా బుధవారం హరికృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం ఇటీవల మండలానికి ఇద్దరు చొప్పున విద్యాధికారులను నియమించింది. అందులో భాగంగా అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్గా సమగ్ర శిక్షణ కార్యాలయం నందు పనిచేస్తూ బదిలీపై బెలుగుప్ప విద్యాధికారి 2గా బాధ్యతలు స్వీకరించారు. మండల విద్యాధికారి మల్లారెడ్డి, ఎం ఆర్ సి సిబ్బంది, మండల ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు.

డిగ్రీ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు డిబార్

విశాలాంధ్ర -బుక్కరాయసముద్రం: ఎస్ కె యు యూ జీ బి.ఎస్ సి ఐదో సెమిస్టర్ శుక్రవారం రెగ్యులర్ , డిగ్రీ ఆరో సెమిస్టర్ సప్లి పరీక్ష ల లో అనంతపురం పట్టణంలో రెండు కళాశాలలో ఇద్దరు విద్యార్థులు మాస్ కాపీయింగ్ కి పాల్పడుతుంటే బుక్ చేసినట్లు డైరెక్టర్ ఆచార్య జి వి రమణ తెలిపారు. పరీక్ష కేంద్రంలో మాస్ కాపింగు పాల్పడితే కఠిన చర్యలు తప్పమన్నారు. పరీక్ష నిజాయితీగా రాసి ఉజ్వల భవితను సాధించాలని సూచించారు.

ఓటరు జాబితా పరిశీలిన పక్కాగా చేయాలి

విశాలాంధ్ర -విడపనకల్లు: మండల కేంద్రంలోని ఓజాబితా పరిశీలన కార్యక్రమం పక్కాగా నిర్వహించాలని తహసిల్దార్ ఈరమ్మ, బీఎల్వోలను సచివాలయ కార్యదర్శులకు ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వో లు, పంచాయతీ కార్య దర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటరు జాబితా పరిశీలనలో భాగంగా బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి జాబితా ప్రకారం అన్నీ సక్రమంగానే ఉన్నాయా, చనిపోయిన వారి పేర్లు, వలస వెళ్లిన వారు పేర్లు తొలగించడంతో పాటు కొత్తగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వివరాలను పరిశీలించాలని ఆమె సూచించారు.

బీసీ బాలుర వసతి గృహం తనిఖీ

విశాలాంధ్ర -బొమ్మనహాళ్ : మండలకేంద్రం బొమ్మనహాల్లో ఉన్న బీసీ బాలుర వసతిని గృహాన్ని అనంతపురం వెల్ఫేర్ అధికారి గంగాద్రి గురువారం తనిఖీ చేశారు. హాస్టల్లోని రికార్డులను పరిశీలించారు. భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అరాతీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థుల హాజరుశాతం పెంచుకోవాలని వార్డెన్ కుళాయిస్వామికి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు హాస్టల్ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

బాలిక అత్యాచార ఘటనపై సమగ్ర విచారణ జరిపించండి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విశాఖ పట్నం లో మహిళపై జరిగిన అత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ అనుబంధం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రతినిధులు ఘాటుగా స్పందించారు. ఈమేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట మహిళా సమాఖ్య నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి మాట్లాడుతూ విశాఖ జిల్లాలో మహిళ పై జరిగిన అత్యాచారాన్ని పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఏకరువు పెట్టారు. అత్యాచారానికి మానవ మృగం జనజీవన స్రవంతిలో యధేచ్ఛగా తిరుగుతున్నా పోలీసులు పట్టించు కోవడం లేదన్నారు. ఇదేమిటని ప్రశ్నించి నిరసన వ్యక్తం చేసిన మహిళా కార్యకర్తలపై చేయి చేసుకోవడం దారుణమన్నారు. ఇంత జరిగినా రాష్ట్ర ప్రభుత్వం చలనం లేకుండా ఉందని సీఎం జగన్ కు మహిళలంటే గిట్టదని విమర్శించారు. గత నాలుగేళ్లుగా రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళలకు చేసింది ఏమీ లేదని ఏకరువు పెట్టారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అదుపు చేయడంలో సీఎం జగన్ పూర్తిగా విఫలమయ్యాడని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఇలాంటి దారుణాలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తించిన పోలీసులను ఉన్నతాధికారులు కట్టడి చేయాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను రాష్ట్ర ప్రభుత్వం అదుపు చేయని పక్షంలో మహిళా సంఘాలు ఏకమై ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి మహిళా సమాఖ్య నాయకురాళ్ళు శారద, ఆయేషా, సుజాత, కవిత, నాగమణి పాల్గొన్నారు.

కళాశాలలపై నిజనిర్ధారణ చేయండి

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ అనంతపురం, పులివెందుల , కలికిరి కళాశాల అధ్యాపకులతో ఆన్లైన్ లో ప్రైవేట్ కళాశాలపై నిజనిర్ధారణ చేయాలని ఉపకులపతి ఆచార్య జింక రంగా జనార్ధన్ ఆదేశించారు. గురువారం పరిపాలన భవనంలోని సెమినార్ హాల్లో నిజ నిర్ధారణ పై అధికారులతో సమీక్షించారు. కళాశాలలోని ప్రయోగశాలలను, తరగతి గదులను , ఇతర సదుపాయాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులు, అధ్యాపకుల నిష్పత్తిని, అధ్యాపకుల యొక్క అర్హతను, విద్యార్థుల కంప్యూటర్ల నిష్పత్తిని, అదనపు కోర్సుల యొక్క ప్రామాణిక విలువను అనుసరింపు, కళాశాలలు అటానమస్ , పర్మినెంట్ అఫిలియేషణ్ కు వెళుతున్న కళాశాలను పరిశీలన, యుజిసి నిబంధనలు, ఇంటర్నెట్ సౌకర్యం, ఒరిజినల్ లైసెన్స్ సాఫ్ట్ వేర్ లు, జనరేటర్ సౌకర్యం, క్రీడా సౌకర్యలను , ఇండస్ట్రియల్ ఇంటర్న్షిప్, కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ యొక్క సమాచారాన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్ నుంచి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య యం. విజయ కుమార్ , రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ , డైరెక్టర్ ఆచార్య ఎ. సురేష్ బాబు , ఆచార్య ఇ. కేశవ రెడ్డి , ఆచార్య వి. సుమలత , ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి , ఆచార్య దుర్గా ప్రసాద్ , ఆచార్య సుబ్బారెడ్డి , ఆచార్య ఆర్. కిరణ్మయి , ఆచార్య పద్మ సువర్ణ , ఆచార్య భువన విజయ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చడంలో విఫలమవుతున్న మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్: రాయదుర్గం పట్టణంలో తాగు నీటి సమస్యకు పరిష్కారం చూపడంలో మున్సిపల్ చైర్పర్సన్, అధికారులు విఫలం చెందారని పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు విమర్శించారు. పట్టణంలో తాగు నీటి సమస్యని తీర్చాలని గురువారం మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. కనేకల్లు సమ్మర్ స్టోరేజి నుండి పట్టణానికి నీరు సరఫరా అవుతోన్న ప్రధాన పైప్ లైన్లు తరచుగా పగిలిగిపోవడంతో మూడు నుండి నాలుగు రోజుల పాటు తాగు నీటి సరఫరాకు అంతరాయం కలుగుతోందన్నారు. వాటర్ ట్యాంకుల ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేయడంలో అధికారులు విఫలం చెందారన్నారు. ఉన్న రెండు ట్యాంకర్ల ద్వారా సక్రమంగా తరవరా కావడం లేదని, పట్టణ జనాభాకు అనుగుణంగా ఇంకో రెండు టాంకర్లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. తాగునీటి అంతరాయం కలిగినప్పుడు ఎందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నాసిరకం పైపులు వేయడం వల్లే తరచుగా పైపులు పగిలిపోతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణ వాసులకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కురుబ ప్రశాంతి, బుళ్లారి జ్యోతి, మాజీ వైస్ చైర్మన్ కడ్డిపూడి మహబూబ్ బాషా, వై.వెంకటేశులు, ఎస్సి సెల్ మల్లి, కావలి రవి, ఆటో వెంకటేశులు,పైతోట సిద్ధప్ప, జావీద్, మల్లెషి తదితరులు పాల్గొన్నారు.

8 సెంట్లు కాకపోతే 10 సెంట్లు వేసుకో...?

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్: రాయదుర్గం పట్టణంలోని బిటిపి లేఅవుట్ నందు విచ్చలవిడిగా ఇళ్ల స్థలాలు కబ్జాలకు గురిఅయినాయి. లేఅవుట్ చివర ఒక్కొక్క ప్లాట్ నాలుగు సెంట్లు, ఆరు సెంట్లు, 8 సెంట్లు దాకా ఖాళీ స్థలాలను కబ్జా చేసి పునాదులు తీసి బేస్మెంట్ లెవెల్ చేసుకున్నారు. ఈలేఅవుట్నందు కబ్జాదారుల వెనక అధికార పార్టీ నాయకులు బలంగా ఉన్నట్లు మీకు ఎంత కావాలోవేసుకొండి మేము ఉంటామని అభయం ఇవ్వడం వల్ల ఖాళీ స్థలాల కబ్జాలు దందాలు జరుగుతున్నాయని అక్కడ స్థానికులు తెలుపుతున్నారు. బీటీపీ లేఅవుట్ నందు ఖాళి స్థలం కనబడితే కబ్జా చేయడం, బేస్మెంట్ వెయ్యడం, అమ్ముకొని లక్షల్లో సొమ్ము చేసుకోవడం పరిపాటిగామారిందని అధికారపార్టీ నాయకులు అండదండలతోనే ఈ తతంగమంతా జరుగుతుందని అధికారుల సహకారం కూడా ఉందని ఆ కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ఖాళి స్థలాలు గత రెండు ప్రభుత్వాలు అప్పటి లబ్ధిదారులకు ఇచ్చిన స్థలాలు అని స్థానికులు తెలుపుతున్నారు. నిరుపేదలైన లబ్ధిదారులు అధికార పార్టీ

నాయకులను కబ్జాదారులను గట్టిగా అడగడం చేతకాక నిస్సహాయ స్థితిలో ఉన్నారని, వారి గోడును ఎవరితో చెప్పుకోవాలో చెప్పిన పట్టించుకోని వారు లేరని, పాత లబ్ధిదారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తతంగం అంతా మునిసిపాలిటీ పాలకులు, మునిసిపాలిటీ కిందిస్థాయి అధికారులు సహకారాలు మెండుగా ఉన్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణంలో గౌడ లేఔట్ నందు, ఎంసీఏ లేఔట్ నందు, ఖాళీ స్థలాలు, కొండగుట్టలు మట్టి తరలించి స్థలాలను చదును చేసుకుని ఆక్రమించుకొన్నారని, ఎంసీఏ లేవటనందు విచ్చలవిడిగా దురాక్రమాలకు గురైందని అక్కడ స్థానికులు తెలిపారు. ఆక్రమణలపై రాయదుర్గం తహసిల్దార్ మారుతిని వివరణకోరగా బిటిపి లేఅవుట్నందు దురాక్రమణాలను తొలగిస్తామని తెలిపారు.

వైసీపీకి ఇక కాలం చెల్లింది

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: వైసీపీ ప్రభుత్వానికి ఇక కాలం చెల్లిందని చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో వైఎస్ జగన్రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని తెలుగురైతు రాష్ట్రఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం మండలంలోని దేవగిరి గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు అప్పారావు స్వగృహం. లో బొమ్మనహాళ్ మండల టీడీపీ నాయకులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం కన్వీనర్ బలరామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీలు జగన్నాథ్రెడ్డి, కుమ్మరి మల్లికార్జున, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షులు యర్రగుంట్ల వెంకటేశులు, క్లస్టర్ కన్వీనర్ మాలపాటి ధనుంజయ, మాజీ డైరెక్టర్ మహేంద్ర, వయ్యావుల మోహన్, నవీన్, వయ్యావుల అనిల్,కొత్తపల్లి మహేంద్ర,టీవీఎస్ అప్పారావు, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు ఆనంద్, మాజీ సర్పంచులు నాగరాజస్వామి, కేశప్ప, సోమనాద్ గౌడ్, గ్యాస్ గోవిందు, ధర్మపురి ఆంజనేయులు, తెలుగుయూత్ నాయకులు రాము,కుమార్ దిలీప్,సైకిల్ షాప్ హనుమంతు, బొంబాయి ఈరన్న,గోపాల్, మల్లికార్జున,వి ఎల్ రామాంజనేయులు, గొల్ల తిప్పేస్వామి, హనుమంత్ రెడ్డి, బసప్ప, పి నాగరాజు పాల్గొన్నారు.

కీర్తిశ్రీని ఘనంగా సన్మానించిన ఎంపిపి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం

రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందిన కీర్తిశ్రీని సన్మానించడం జరిగింది. కీర్తిశ్రీ ఇంటర్మీడియట్ 2022-2023 ఫలితాలలో ప్రథమ స్థానం పొందడం ద్వారా గత రెండు రోజుల కింద రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆణిముత్యాలు పథకం క్రింద ఎంపిక చేసి లక్ష రూపాయలు నగదు, మెడల్, ప్రశంస పత్రం ఇవ్వడం జరిగింది. హెచ్ఈ సి విభాగంలో రాష్ట్ర స్థాయిలో 954 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందిన పొలికి గ్రామానికి చెందిన కీర్తిశ్రీని విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్ రెడ్డి మండల పరిషత్ కార్యాలయానికి ఆహ్వానించి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి 10 వేలు రూపాయలు నగదు బహుమతిగా అందించడం జరిగింది. వైసిపి నాయకులు ఉమాశంకర్, రఘురాం, ఓబులేష్, లాలెప్ప కలిసి 4వేలు రూపాయలు నగదు ఇవ్వడం జరిగింది. జేసిఎస్ మండల కన్వీనర్ భరత్ రెడ్డి, విడపనకల వైసీపీ నాయకుడు కరణం భీమిరెడ్డి, గాజుల చిన్న వెంకటేష్, సర్పంచులు జైసింహ, రాజశేఖర్, ఎంపీటీసీలు వెంకటేష్, తిమ్మరాజు, సొసైటీ చైర్మన్ శ్రీరాములు, విద్యా కమిటీ చైర్మన్ గిరిబాబు, సామాజిక కార్యకర్త ఆనందరాజు, వైసిపి నాయకులు కరకముక్కుల రాముడ్డి,జగదీష్,హంపయ్య,కొత్తకోట హనుమంతు, మాధవరెడ్డి, వేల్పమడుగు శ్రీరాములు, సురేష్ యాదవ్, జైరాముడు, చిన్న తిమ్మన్న, మాల్యం ఎర్రన్న, మాలాపురం రామాంజనేయులు, శివారెడ్డి, ధనుంజయ రెడ్డి మునిస్వామి, చిట్టిబాబు, సత్తి, మహేష్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీమణి పై టీడీపీ కౌన్సిలర్లు ధ్వజం

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

సతీమణి కాపు భారతి పొదుపు సంఘాలు, ఆర్పీ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందని కౌన్సిలర్ కురుబ ప్రశాంతి ఆరోపించారు. గురువారం ఉదయం రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ మహిళ అధ్యక్షులురాలు బండి భారతి, కౌన్సిలర్ బుళ్లారి జ్యోతి, మాజీ కౌన్సిలర్ సుమలతలు మాట్లాడారు. కాపు భారతి మున్సిపల్ ఆర్పీలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకొంటోందన్నారు. ఏ హోదాతో పొదుపు సంఘాలు, ఆర్పీలతో వార్డుల్లో సమావేశాలు నిర్వహిస్తుందో సమాధానం చెప్పాలని కాపు భారతిని నిలదీశారు. రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ జిల్లా చైర్పర్సన్ గా కాపు భారతి రక్తదాన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని హితవు పలికారు. ఆర్పీలతో రాజకీయ సమావేశాలు నిర్వహించి మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులపై ఆరోపణలు చేయడంపై తీవ్రంగా మండిపడ్డారు. ఇంకోసారి పొదుపు సంఘాలు, ఆర్పీలతో రాజకీయ సమావేశాలు నిర్వహిస్తే మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కాపు భారతి ఏ అధికారంతో మున్సిపల్ ఆర్పీలతో సమావేశాలు నిర్వహిస్తుందో మున్సిపల్ కమిషనర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ కౌన్సిలర్ బీగాల ఉమా,సావిత్రిలు పాల్గొన్నారు.

టూ ఆఫ్ చార్జీల పేరుతో వినియోగదారులు బెంబేలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారం

చేపట్టిన 4సంవత్సరాలలో 7సార్లు కరెంట్ బిల్లులు, సర్దుబాటు చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచి వినియోగదారులపై భారం వేస్తున్న ప్రభుత్వం ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లంటూ కొత్త విధానాన్ని తీసుకొచ్చి ఒక కోటి 89 లక్షల మందికి వినియోగదారుల పైన 3.500 కోట్ల భారాన్ని వేస్తున్నాడని, 37 వేల రూపాయలు ఒక్కొక్క మీటర్ పై వసూలు చేస్తున్నారని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన తహసీల్దార్కు గురువారం సిపిఐ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిప్పే స్వామి, అంజి నరసింహులు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ తో భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని కేశవరాయుని పేట

గ్రామంలో 'టిడిపితో భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో జెసి అస్మిత్ రెడ్డి, మండల టిడిపి నాయకులతో కలిసి పర్యటించారు. గ్రామమంతా కలియతిరిగి ప్రజల యోగక్షేమాలు అడిగారు. ప్రతి ఇంటికి మినీ మెనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూపాయలు, మహిళలకు జిల్లా పరిధిలో ఉచిత బస్సు ప్రయాణం, పేద మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ, తల్లికి వందనం కార్యక్రమం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి నెలకు 3వేలు ఇస్తారన్నారు. వచ్చే ఎన్నికలలో టిడిపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మల్లికార్జున రెడ్డి, రవి కుమార్ రెడ్డి, ఎరుకల నాగేంద్ర, నాగరాజు, నాగేంద్ర రెడ్డి, నాగమణి రెడ్డి, మని,హరి,మాదాలఅనిల్, ప్రవీణ్, విజయ్, నీలకంతారెడ్డి, పరిమి చరణ్, సుబ్బారెడ్డి, మోపిరెడ్డి, దడియాల ఆది, మధురాజు, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

ప్రజల కష్టాలను తీర్చడమే ధ్యేయం

విశాలాంధ్ర-తాడిపత్రి: నియోజకవర్గంలోని పేద ప్రజల ఆరోగ్య,

విద్య కష్టాలను తీర్చడమే తమ ధ్యేయమని ఫయాజ్ భాష సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు, వైసీపీ నాయకుడు ఫయాజ్ భాష చెప్పారు. పట్టణంలోని అబ్దుల్ కలాం ఆజాద్ ఫంక్షన్ హాల్ లో గురువారం ఫయాజ్ భాష సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫయాజ్ భాష సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఫయాజ్ భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేయడానికి ముందుకు రావడం ఎంతో అభినందన ఏమన్నారు. ఆయనకు తాను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వక్ బోర్డ్ అధ్యక్షుడు షాషావలి ఉపాధ్యక్షుడు వై మహబూబ్ భాష వైసిపి నాయకులు ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి, చవ్వా రాజశేఖర్ రెడ్డి, రియాజ్, కొడవండ్లపల్లి వలి పాల్గొన్నారు.

సత్య కృప డిగ్రీ కళాశాలపై చర్యలు గైకొనండి

విశాలాంధ్ర-ధర్మవరం: యూజీసీ నిబంధనలను యూనివర్సిటీ నిబంధనలను తుంగలో తొక్కి ,వాణిజ్య సముదాయంలో నిర్వహిస్తున్న సత్యకృప మహిళా డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకొని, యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలి అని జిల్లా ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు పోతులయ్య, డివిజన్ అధ్యక్షులు శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీష్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆ కళాశాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పట్టణంలో సత్య కృపా డిగ్రీ కళాశాలకు యు జి సి నార్న్స్ పాటించకుండా కళాశాల నడుపుతున్నారని, ఈ కళాశాల పట్టణంలోని ఓ కమర్షియల్ కాంప్లెక్స్ నందు ఆ కమర్షియల్ కాంప్లెక్స్ లో కింద ఫ్లోర్ అంతా బ్యాంకులు, ఇతర వ్యాపార షాపులు కలిగి ఉన్న బిల్డింగ్ లో కళాశాల నడపడం సరైన పద్ధతి కాదని తెలిపారు.విద్యార్థులకు ఎమర్జెన్సీలో అగ్ని ప్రమాదం ఏదైనా జరిగితే ఫైర్ సంబంధించి పర్మిషన్ లేకపోగా, అగ్నిమాపక వాహనం వచ్చే దానికి కూడా వీలులేని పరిస్థితి కలదని, ఇలాంటి కళాశాల విద్యార్థులకు ఇబ్బందులు కలిగే పరిస్థితి ఉందని, అంతేకాకుండా అక్కడున్నటువంటి కళాశాలలో ఎస్కే యూనివర్సిటీ యూజీసీ నార్న్స్ ప్రకారం అధ్యాపకులకు అర్హత కలిగించ లేదన్నారు.వెంటనే ఎస్కే యూనివర్సిటీ అధికారులు కళాశాల పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగ వారు డిమాండ్ చేశారు. లేనిపక్షణ యూనివర్సిటీ ముట్టడి కి పిలుపునిస్తామని తెలియజేసారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు, మురళి,గణేష్, సాయికిరణ్, నంద, అజయ్, జీవన్,చరణ్,విజయ్, మదన్ పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఈనెల 24వ తేదీ జరిగే బస్సు యాత్రను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహానాడులో నిర్ణయించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి చంద్రబాబు నాయుడు ఈ బస్సు యాత్రను ప్రారంభించారన్నారు. ఈ బస్సు యాత్రలో శ్రీ సత్య సాయి, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలలోని మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు పాల్గొంటారన్నారు. విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు 3000, 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మహిళలకు నెలకు 15000 చొప్పున సంవత్సరానికి 18000 అందిస్తామన్నారు. చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు వైసిపి ప్రభుత్వం ప్రతి ఇంటికి ఒకరికి సహాయం అందిస్తుందని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతమంది చదువుకుంటున్న అందరికీ సంవత్సరానికి 15000 చొప్పున అందిస్తామన్నారు. మేనిఫెస్టోలో నిర్ణయించిన పథకాలను ఈ బస్సు యాత్ర వల్ల ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి నాయకుల పై జరిగిన అరాచకాలు అక్రమ కేసులు భూ దందాలు ప్రజలకు వివరిస్తామన్నారు. అదేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయడం, వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత టిడిపి చేసిన అభివృద్ధిని నిలిపివేయడం లాంటి పనులను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ బస్సు యాత్ర నల్లమాడ మండలం బొగ్గులపల్లి దగ్గర ప్రారంభమై గోపేపల్లి మోదిగా నల్లమడ చేరుకుంటుందన్నారు. అక్కడ టిడిపి చేసిన అభివృద్ధి పనులు ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది అన్నారు. అనంతరం కంబాలపర్తి వెంగళమ్మ చెరువు మీదుగా కర్ణాటక పల్లి చేరుకోవడం అక్కడ నిలిచిపోయిన టిట్కో గృహాలను పరిశీలిస్తామన్నారు. బుక్కపట్నం మీదుగా కొత్త చెరువు చేరుకుని సాయంత్రం నాలుగున్నర గంటలకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగ సభ ఉంటుందన్నారు. అనంతరం రాత్రికి పుట్టపర్తిలో బస చేయడం జరుగుతుందన్నారు. ఈ బస్సు యాత్రను నియోజకవర్గంలోని కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ విజయ్ కుమార్, కౌన్సిలర్ రత్నప్ప చౌదరి, సత్య జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నాయకులు మనోహర్ పాల్గొన్నారు.

గ్రామాలలో జాతీయ ఆరోగ్య సర్వే

విశాలాంధ్ర-సికేపల్లి : మండల పరిధిలోని కనుముక్కల బసంపల్లి గ్రామాలలో గురువారం కుటుంబ ఆరోగ్యం పై జాతీయస్థాయి సంస్థ సర్వే వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ జాతీయ ఆరోగ్య సంస్థ అధికారులు ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. పర్యవేక్షణలో పిగ్మ రీసెర్చ్ కన్సల్టెన్సీ సంస్థ ఏజెన్సీ సభ్యులు గ్రామాలలో ఇంటింటికి తిరిగి కుటుంబ నియంత్రణ, మాత శిశు సంరక్షణ, పోషణ రహిత వ్యాధి నిరోధక టీకాలు సంబంధించిన వివరాల తోపాటు నీరు పారిశుద్ధ్య తదితర అంశాలపై సర్వే చేశారు. జిల్లా కోఆర్డినేటర్ జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరవ విడత జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే నివేదికను ఇండియన్ ఇమ్యూనిటీ పాపులేషన్ సంస్థకు అందజేయడం జరుగుతుందన్నారు. సర్వేలో సంస్థ సభ్యులు శ్రీనాథ్, యోహాన్, మురళి, రామచంద్ర లతోపాటు ఎన్ ఎస్ గేట్ పిహెచ్సి వైద్యులు డాక్టర్ ఉదయ్, హెచ్ ఏ శ్రీనివాసులు, ఏఎన్ఎం సుభాషిని, సునీత లు పాల్గొన్నారు.

రైతుల ఉద్యమాలకు పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-చిలుమత్తూరు రూరల్: మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్ నందు గురువారం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రమణ, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో రైతుల ఉద్యమాలకు పోస్టర్లు విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతుకు రూ 2,45 లక్షలు రుణభారం తో ఉన్నారు. దీంతో మన రాష్ట్రం ఆత్మహత్యలతో 3 వ స్థానములో ఉంది. ఇందులో పేద రైతులు కౌలు రైతులే ఉన్నారు. కనీస మద్దతు ధరలకు కూడా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకో లేకపోతున్నారు. రైతు సంఘాలు కోరుతున్నట్లు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసేందుకు ప్రభుత్వాలు మాత్రం సిద్ధంగా లేవు, ప్రతి సంవత్సరం సాగు ఖర్చులు పెరుగుతూనే ఉన్న ప్రజలందరికీ ఆహారాన్ని అందిస్తున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వాలలో చిత్తశుద్ధి లోపించింది. ఫలితముగా రైతు వ్యవసాయానికి దూరమవుతున్నాడు కౌలు రైతు కూడా వ్యవసాయం చేయలేని దుస్థితి ఏర్పడింది. కావున ప్రతి రైతుకు ఆర్థిక సహాయముగా ఎకరానికి రూ 10,000 అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, ఉపకరణాలను90, శాతం సబ్సిడీతో అందించాలి, వ్యవసాయ బోరుబావులకు మీటర్లు బిగించాలని ఆలోచన ఉపసంహరించుకోవాలి, ఉచిత విద్యుత్తును కొనసాగించాలి, తదితర విషయాలపై రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బాలచంద్ర, జయ చంద్రారెడ్డి, పురుషోత్తం, మహేష్ వెంకటేశులు, నరసింహులు, ఆదినారాయణ ఆదినారాయణ, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తొగట వీధిలో గల శాంత కళా చౌడేశ్వరి దేవి దేవాలయంలో ఈనెల 25వ తేదీ ఆదివారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు 88వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును నిర్వహిస్తున్నట్లు చౌడేశ్వరి దేవి దేవాలయ అభివృద్ధి సంఘం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు వేల్పుల వెంకటమ్మ, కీర్తిశేషులు వేల్పుల బూషప్ప జ్ఞాపకార్థం వీరి కుమారుడు వేల్పుల వెంకటేశులు అండ్ సన్స్ వారు వ్యవహరిస్తున్నారని తెలిపారు. వైద్యులుగా వివేకులాయప్ప వెంకటేశ్వర్లు సాయి స్వరూప్, సుబ్రహ్మణ్యం లు వైద్య చికిత్సలను అందించడంతోపాటు ఆరోగ్య విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి కూడా వివరించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యమును కాపాడుకోవాల్సినదిగా వారు కోరారు.

బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్

విశాలాంధ్ర-ఎన్‌పీకుంట: మండల తహసిల్దార్ కార్యాలయంలో

గురువారం మండల తహసిల్దారుగా బి. నరేంద్ర కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా మండల తహసిల్దార్ గా డిప్యూటీ తహసిల్దార్ రవి నాయక్ బాధ్యతలు చేపట్టారు. బదిలీలలో భాగంగా కడప జిల్లా చక్రాయపేట పనిచేస్తూ మండలానికి నూతన తాసిల్దార్ గా నరేంద్ర కుమార్ బాధ్యతలు చేపట్టారు. మండలంలో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని అర్హులైన పేదలకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వివరించారు.

క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్ళండి

విశాలాంధ్ర-బత్తలపల్లి: క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకోవాలని ధర్మవరం నియోజకవర్గం తెదేపా బాధ్యుడు పరిటాల శ్రీరామ్ కార్యకర్తలకు సూచించారు. గురువారం స్థానిక గూండా కళ్యాణ మండపంలో సెక్షన్ ఇంచార్జ్ లకు అవగాహన సదస్సును నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి 50 కుటుంబాలకు ఒక సెక్షన్ ఇంచార్జి ఉన్నారని కావున రోజుకు ఐదు కుటుంబాలలో కలిసి వారిలో ఉన్న సమస్యలను తెలుసుకుని జాబితా తయారు చేయాలన్నారు. 80 శాతం ఓట్లు వచ్చే ఎన్నికల్లో వేయించే విధంగా పనిచేయాలన్నారు. తటస్థంగా ఉన్న వారిని కూడా కలిసి పార్టీకి ఓటు వేసే విధంగా చూడాలని వివరించారు. అలాగే చంద్రబాబు చేపట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలోకి తీసుకెళ్లి క్షుణ్ణంగా వివరించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా మన చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తొమ్మిది నెలల లోపు ఎన్నికలు వస్తాయని అప్పటిలోగా క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి కార్యకర్త కూడా ప్రజల్లోకి వెళ్లి ఆకట్టుకునే విధంగా వారితో మాట్లాడి ఓట్లు వేయించే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్ కుమార్, నియోజవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, రవి, జక్కంపూటి నాగభూషణ, ప్రభాకర్ రెడ్డి సురేందర్ నాయుడు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ గా జమానుల్లా ఖాన్

విశాలాంధ్ర - అగళి : మండల రెవిన్యూ కార్యాలయంలో మండల

తహసిల్దారుగా టి ఆర్ జమానుల్లా ఖాన్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ జిలాని గత 15 రోజుల క్రితం పుట్టపర్తి జిల్లాకేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయానికి ఎ ఓ గాబదిలీ కావడం తో డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావు ను ఇంచార్జ్ తహసీల్దార్ గా నియమించారు. కంబదూర్ రెవిన్యూ కార్యాలయం లో డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేస్తున్న టి ఆర్ జమానుల్లా ఖాన్ ను పదోన్నతి పై అగళి మండల తహసీల్దార్ గా వచ్చారు.ఈసందర్బంగా అయన మాట్లాడుతూ మండలంలో రెవిన్యూ పరంగా ప్రజలు రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేయడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని అర్హులైన పేదలకు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వివరించారు.

నారాయణ పాఠశాలను సీజ్ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే నారాయణ

పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు లేనందున ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తున్నందున డీఈఓ ఆదేశాల మేరకు ఎంఈఓ వెంకటరమణ నాయక్ పాఠశాలను సందర్శించి వారికి గుర్తింపు లేనందున ఆ పాఠశాలను సీజ్ చేశారు. అక్కడ పదవ తరగతి వరకు అడ్మిషన్లు నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు ఫీజులు వసూళ్లకు పాల్పడ్డారు. దీనితో పత్రికలలో సైతం వార్తలు రావడంతో ఉన్నత అధికారులు స్పందించి వారికి అనుమతులు లేనందున వీరికి ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చేంతవరకు తరగతి గదులు నిర్వహించకూడదని వారు ఆదేశాలు జారీ చేశారు. అలా నిర్వహిస్తే చట్టరీత వారి పైన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. పాఠశాలను సీజ్ చేసిన కాపీని ప్రిన్సిపల్ గురు ప్రసాద్ కు ఆయన అందజేశారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు వెళ్లాలి

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థులు అందరూ కూడా ఒక లక్ష్యంతో ముందుకు వెళితే సుఖవంతమైన జీవితం లభిస్తుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు ఆర్డిఓ తిప్పే నాయక్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, డివి ఈవో రఘునాథరెడ్డి, తాసిల్దార్ యుగేశ్వరి దేవి, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి,వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ప్రభుత్వం విద్యా వ్యవస్థ పట్ల అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, ఈ పథకాలను తల్లిదండ్రులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నప్పుడే అది విజయవంతం అవుతుందని తెలిపారు.తదుపరి నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఐదు మంది విద్యార్థులకు ఇంటర్మీడియట్ లో నలుగురు విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా 15వేల రూపాయలు నగదు, ప్రశంసా పత్రం మెడల్ను అందజేశారు. జగనన్న ఆణిముత్యాలు నియోజకవర్గ స్థాయిలో విద్యార్థుల వివరాలలో.... పదవ తరగతిలో ఆది శంకర్, బాలం సాయి ప్రసాద్, మురళీకృష్ణ, కృష్ణ తులసి, ముబా సిరా కాగా ఇంటర్మీడియట్ లో లతా, మారెన్న, మౌనిక, వార్షిక కలరని తెలిపారు. ఈ విద్యార్థులందరినీ కూడా ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తం తొమ్మిది మందికి మొదటి స్థానంలో ముగ్గురికి 45 వేల రూపాయలు, రెండవ స్థానములో పదివేల రూపాయలు మూడవ స్థానంలో ఐదువేల రూపాయలు, ఇంటర్లో నలుగురు విద్యార్థులకు 15వేల రూపాయలు చొప్పున మొత్తం 1,20,000 పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మేరీ వర కుమారి నియోజకవర్గంలోని ఎంఈఓ లు సుధాకర్ నాయక్, గోపాల్ నాయక్, రమణప్ప, కృష్ణమోహన్, వెంకటేష్, చాముండేశ్వరి, నియోజకవర్గంలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలల యొక్క హెడ్మాస్టర్లు, ప్రిన్సిపాల్ లు, పట్టణంలోని వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-లేపాక్షి: దేశవ్యాప్తంగా ఎన్నో సమస్యలతో

సతమతమవుతున్నా పేదలకు తిండి నీరు విద్య వైద్యం గూడు తోపాటు ఎన్నో ప్రభుత్వ పథకాలను పేదల సంక్షేమం కోసమే కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని పేదల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని కేంద్ర టెలి కమ్యూనికేషన్ సహాయక శాఖ మంత్రి దేవాసిన్ చౌహాన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం లేపాక్షి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రేషన్ డీలర్స్, అంగన్వాడి, ఉపాధి వర్కర్స్, వైద్య, రెవిన్యూ అధికారులతో కేంద్ర మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల పట్ల ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వజ్ర భాస్కర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు సురతి సురాతిని, జిల్లా ప్రధాన కార్యదర్శి పిడి పార్థసారథి, బద్రీ, వెంకట్రామిరెడ్డి, అధికారులు ఎంపీడీవో నరసింహా నాయుడు, తాసిల్దార్ బాబు, డాక్టర్ వెంకట చిరంజీవి, సిడిపిఓ రెడ్డి రమణమ్మ, సీఐ వేణుగోపాల్ ఎస్సై మునీర్ అహ్మద్ అధికారులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఏడవ, ఎనిమిదవ, తొమ్మిదవ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కొరకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ఏడవ తరగతిలో ఆరు సీట్లు, ఎనిమిదవ తరగతిలో 15 సీట్లు, 9 వ తరగతిలో 15 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 24వ తేదీలోపు పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 26వ తేదీన ప్రవేశ పరీక్ష ఉదయం 10:30 నుండి 11:30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు తమ పిల్లల కొరకు,సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్ 7981171568 లేదా 94933 44250 కు సంప్రదించాలని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని చౌడేశ్వరి దేవి సేవా సమితి వారు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ మంచి గుర్తింపును ప్రజల వద్ద పొందారు. ఇందులో భాగంగానే పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు అని మీకు పేషెంట్లకు సరిపడినంత రక్తం లేకపోవడంతో, గురువారం నాడు రక్త దాతలు సహాయంతో రక్తదాన కార్యక్రమాన్ని ఆర్గనైజర్ బిరే శ్రీరాములు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ అనారోగ్య కారణాల వలన ఉంటున్న రోగులను తాము సందర్శించడం జరిగిందని, అత్యవసరంగా ప్రస్తుతం రక్తం అవసరం ఉన్న దానిని గుర్తించి 16 మంది చేత రక్తదానాన్ని చేయించడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమం చేయడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు తెలిపారు. అదేవిధంగా 16వ వార్డు కౌన్సిలర్ కేత లోకేష్ సహాయ సహకారాలు అందించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. తదుపరి రక్తదాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం పట్ల ఆసుపత్రి సూపరింటెంట్ పద్మలత, వైద్యులు, కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ హరి, చౌడేశ్వరి సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తకు సాయం

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గంలోని రొద్దం మండలం

తురుకల పట్నం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కంసలి సుబ్బలక్ష్మి కుమారుడు గత కొన్ని సంవత్సరాలుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతన్నాడు. వైద్య ఖర్చులు ,మందుల కోసం ఇబ్బంది పడుతుండడంతో ధైర్యంగా ఉండు అండగా ఉంటామని, ప్రతి నెల మందులకు అయ్యే ఖర్చు 6 నెలల పాటు నేనే భరిస్తానని హామీ ఇచ్చి మందులు తీసిఇచ్చిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ. ఆమెతో పాటు సర్పంచ్ శ్రీనివాసులు, సర్పంచ్ మంజునాథ్, వెంకటేశులు, మహబూబాషా, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటలకు దరఖాస్తులు సేకరించండి

విశాలాంధ్ర-రొళ్ల: 2023-2024వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండలంలో పండ్ల పూల తోటల పెంపకానికి ఆసక్తిగల రైతుల నుంచి దరఖాస్తులు సేకరించాలని ఏపీడి జయసింహ, ఎంపీడీవో ఆజాద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 150 ఎకరాల్లో పండ్ల పూల తోటల పెంపకానికి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మామిడి, నిమ్మకాయ, జామ, సపోటా అదేవిధంగా గులాబీ, మల్లెపూలు తదితర పండ్ల పూల తోటల పెంపకానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ముఖ్యంగా చిన్న సన్నకారు రైతుల నుంచి గ్రామాల్లో పండ్ల తోటల పెంపకంపై వెంటనే ఆసక్తి ఉన్న రైతుల నుండి దరఖాస్తులను వారం లోపు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ కు అందజేయాలని వారు సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఓబులప్ప, టి.ఏలు లోకేష్, వసంతలక్ష్మి, వీణ.ఎఫ్ లు మల్లేష్, కృష్ణనాయక్, కృష్ణమూర్తి, తిమ్మారెడ్డి, నరసింహమూర్తి, వీరకేతరాయప్ప పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు చేస్తున్న ఫీజుల దోపిడీపై అధికారులు నిర్లక్ష్యం వీడి చర్యలు తీసుకోవాలని నారాయణ పాఠశాల ముందు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శేషం మహేంద్ర ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కదిరి పట్టణంలో ఉన్నటువంటి నారాయణ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా (ఈఎంఐ) ఇన్స్టాల్మెంట్ పద్ధతిలో ఫీజులను వసూలు చేస్తూ విద్యా వ్యవస్థ ను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కన్నా వివిధ రకాల ఫీజుల పేరుతో ఎక్కువ ఫీజులు వసూలు చేస్తూ ఫీజుల దోపిడీ చేస్తున్నారని వారు తెలిపారు. అయితే అటువంటి పాఠశాలల యాజమాన్యాల పైన చర్యలు తీసుకోకుండా, తనిఖీలు నిర్వహించకుండా స్థానిక విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నల్లజోడు పవన్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి హేమంత్, పట్టణ నాయకులు సాయి, కిషోర్, సంతోష్, సుమంత్, తరుణ్ జశ్వంత్, సందీప్, శరత్ పాల్గొన్నారు.

తహసీల్దారు గా రామనాథరెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: మండల తహసిల్దారుగా రామనాథరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. నంద్యాల లో పనిచేస్తూ పదోన్నతి పై ఆయన ఇక్కడికి వచ్చారు. ఇక్కడ తహసిల్దార్ గా పనిచేసిన శ్రీధర్ తలుపులకు బదిలీపై వెళ్లారు. నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన రామనాథరెడ్డికి ఆర్ఐ నాగేంద్ర, వీఆర్వోలు నరసింహులు, రమణ, శ్రీలత మర్యాద పూర్వకంగా కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు.

తహసీల్దార్ శ్రీధర్ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మండల నూతన తహశీల్దార్ శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆయన ఓబులదేవర చెరువు తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై తలుపులకు వచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ కు ఇన్చార్జ్ తహశీల్దార్ మునిస్వామి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, వీఆర్వోలు సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయండి

జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

విశాలాంధ్ర-పుట్టపర్తి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు గురువారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలతో సచివాలయ సిబ్బందితో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమం అమలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, గ్రామ వార్డు వాలంటీర్ల నోడల్ అధికారి శివారెడ్డి, ట్రైనింగ్ డిప్యూటీకలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, ప్రజల్లో సంతృప్త స్థాయి పెంపొందించి ప్రభుత్వం పట్ల సానుకూల దృక్పథం ఏర్పడే లక్ష్యంతో జగనన్న సురక్ష పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతున్నదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఈనెల 23న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని అన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విధులు నిర్వహించాలని తెలిపారు. జులై 1 నుండి ఆగస్టు 1 వరకు ప్రతి వార్డు,గ్రామ సచివాలయాల పరిధిలో క్యాంపులు ఏర్పాటు చేయాలని తహశీల్దార్లు, ఎంపీడీవోలను ఆదేశించారు.ఈ కార్యక్రమంలోడిఆర్డీఏ పిడి నరసయ్య, డిపిఓ విజయ్ కుమార్, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, డిపిఓ విజయకుమార్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రషీద్ ఖాన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామకృష్ణ, ఏపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, డ్వామా పిడి రామాంజనేయులు, సోషల్ వెల్ఫేర్ శివరంగ ప్రసాద్, బిసి వెల్ఫేర్ డిడి నిర్మల జ్యోతి, సివిల్ సప్లై డిఎం అశ్వర్థ నారాయణ నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్.చాంద్ భాష, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.